# SSC PUBLIC EXAMINATIONS - 2022

www.sakshieducation.com

## తెలుగు (Compostite Course): PAPER - I

(First Language)

## I. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణాంశాలు) (12 మా)

**1. అతి లఘు ప్రశ్నలు (ఒక్క పదంలో జవాబులు.) (అ - ఋూ వరకు)** **8 X 1 = 8 మా**

అ) పదము - అర్థము

ఆ) వ్యుత్పత్త్యర్థాలు

ఇ) పర్యాయపదాలు

ఈ) నానార్థాలు

ఉ) ప్రకృతి - వికృతులు

ఊ) సంధి పదం - (సంధి పదాన్ని గుర్తించి రాయడం.)

ఋ) సమాస పదం - (సమాసం పేరును రాయండం)

ఋూ) ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం (శత్రర్థక, క్త్వార్థ, చేదర్థక వాక్యాల నుండి ఒకదానిని అడగాలి)

**2. బహుళైచ్ఛిక ప్రశ్నలు (అ - ఆ)** **2 X 1 = 2 మా**

అ) ఉదాహరణ - అలంకారాన్ని గుర్తించండం.

ఆ) పదము - గణమును గుర్తించడం.

**3. ఒక వాక్యంలో జవాబులు రాయడం. (అ - ఆ)** **2 X 1 = 2 మా**

**సొంత వాక్యాలు**

సూచన- అ మరియు ఆ ప్రశ్నలు సొంత వాక్య ప్రయోగాలకు సంబంధించినవి.

ఇచ్చిన పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయాలి.

## II. అవగాహన - ప్రతిస్పందన : (20 మా)

**4. ప్రతిపదార్థములు** **1 X 5 = 5 మా**

* పద్యభాగ పాఠ్యాంశాల నుండి '*' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటి నుండి ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయాలి.

**5. అపరిచిత పద్యం - ప్రశ్నలు - జవాబులు** **5 X 1 = 5 మా**

* సుమతీ, వేమన, కుమార, తెలుగుబాల మొదలైన శతక పద్యాల నుండి ఒక చిన్న పద్యాన్ని ఇవ్వాలి. ఆ పద్యం ఆధారంగా 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులను వాక్యంలో రాయాలి.

**6. అపరిచిత గద్యం - ప్రశ్నలు - జవాబులు** **5 X 1 = 5 మా**

* ఒక అపరిచిత గద్యాంశాన్ని సరళ వ్యావహారిక భాషలో ఇవ్వాలి. వాని నుండి 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులు వాక్యంలో ఇవ్వాలి.

www.sakshieducation.com

**7. ఉపవాచకం - వాక్యములకు కాండల పేర్లు గుర్తించడం** **5 X 1 = 5 మా**

www.sakshieducation.com

* ఉపవాచకంలోని ఆరు కాండల నుండి 5 వాక్యాలను ఇవ్వాలి. వాటిని చదివి, ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు రాయాలి.

## III. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (38 మా)

* **లఘు సమాధాన ప్రశ్నలు. (8 నుండి 16 వరకు ప్రశ్నలు)** **9 X 2 = 18 మా**

**సూచన : లఘు సమాధాన ప్రశ్నలకు 4 వాక్యములకు మించకుండా సమాధానములు వ్రాయాలి.**

ప్రశ్న సంఖ్య

**8వ ప్రశ్న** : పద్యభాగ పాఠ్యాంశాల నుండి **ఒక** కవిపరిచయం రాయాలి.

**9వ ప్రశ్న** : పద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించి ప్రక్రియలలో **ఒక**దాని గురించి రాయాలి.

**10 వప్రశ్న** : గద్యభాగ పాఠ్యాంశాల నుండి **ఒక** కవి పరిచయం రాయాలి.

**11 వ ప్రశ్న** : గద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించి ప్రక్రియలలో **ఒక**దాని గురించి రాయాలి.

**12/13వ ప్రశ్నలు** : గద్యభాగ పాఠ్యాంశాలలో వ్యక్తీకరణ సామర్థ్యం నుండి **'రెండు'** లఘు సమాధాన ప్రశ్నలను రాయాలి.

**14-16 ప్రశ్నలు** : ఉపవాచకం నుండి **'మూడు'** లఘు ప్రశ్నలు రాయాలి.

1) పాత్రస్వభావం 2) సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు 3) విషయాత్మక ప్రశ్న

* **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (17 నుండి 20 వరకు ప్రశ్నలు)** **4 X 5 = 20 మా**

**సూచన : వ్యాసరూప ప్రశ్నలకు 10 వాక్యములు మించకుండా జవాబును వ్రాయాలి.**

**17వ ప్రశ్న** : పద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు అడగాలి. వాటిలో **ఒక**దానికి సమాధానం రాయాలి.

**18వ ప్రశ్న** : గద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక**దానికి వ్యాసరూప సమాధానం రాయాలి.

**19వ ప్రశ్న** : ఉపవాచకం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక**దానికి జవాబు రాయాలి.

**20వ ప్రశ్న** : పద్య, గద్య పాఠ్యాంశముల నుండి **ఒక** సృజనాత్మక ప్రశ్నను రాయాలి.

**సూచన** : సామాజిక అంశాలను దృష్టిలో ఉంచుకుని **ఒక** సృజనాత్మక ప్రశ్నను రాయాలి.

**ఉదా :**1) లేఖ 2) కరపత్రము 3) ఇంటర్వ్యూ 4) నినాదాలు 5) సాధారణ వ్యాసము

www.sakshieducation.com

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 20 | 29% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 30 | 42% |
| 3. | భాషాంశాలు | 20 | 29% |
| | **మొత్తం** | **70** | **100%** |

## విషయరూప భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | ప్రశ్నల రకము | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప | 5 | 25 | 36% |
| 2. | లఘు సమాధాన | 5 | 10 | 14% |
| 3. | అతి లఘు | 15 | 15 | 21% |
| 4. | లక్ష్యాత్మక | 20 | 20 | 29% |
| | **మొత్తం** | **45** | **70** | **100%** |

## విషయ భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 19 | 27% |
| 2. | గద్యం | 23 | 33% |
| 3. | ఉపవాచకం | 8 | 12% |
| 4. | భాషాంశాలు | 20 | 28% |
| | **మొత్తం** | **70** | **100%** |

www.sakshieducation.com

www.sakshieducation.com

# 10వ తరగతి - కాంపోజిట్ తెలుగు పేపర్ - 1 (బ్లూప్రింట్)

| క్రమసంఖ్య | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 32 మార్కులు | | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 36 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య |
| 1. | పద్యం | $1^{(5)}$ | - | $5^{(1)}$ | - | $1^{(5)}$ | $2^{(2)}$ | - | - | - | - | $2^{(5)}$ | $5^{(2)}$ | $5^{(1)}$ | - |
| 2. | గద్యం | - | - | $5^{(1)}$ | - | $2^{(10)}$ | $4^{(2)}$ | - | - | - | - | $2^{(10)}$ | $4^{(2)}$ | $5^{(1)}$ | - |
| 3. | ఉపవాచకం | - | - | $5^{(1)}$ | - | $1^{(5)}$ | $2^{(2)}$ | - | - | - | - | $1^{(5)}$ | $2^{(2)}$ | $5^{(1)}$ | - |
| 4. | భాషాంశాలు | - | - | - | - | - | - | - | - | - | $20^{(1)}$ | - | - | - | $20^{(1)}$ |
| | మొత్తం | **5** | **-** | **15** | **-** | **20** | **10** | **-** | **-** | **-** | **20** | **25** | **10** | **15** | **20** |
| | | **20** | | | | **30** | | | **20** | | | **70** | | | |

www.sakshieducation.com

# ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | సులభం | 35 | 42% |
| 2. | సాధారణం | 20 | 36% |
| 3. | కఠినం | 15 | 22% |
| | **మొత్తం** | **70** | **100%** |

www.sakshieducation.com

www.sakshieducation.com

# MODEL PAPER FOR
# SSC PUBLIC EXAMINATIONS - 2022

## తెలుగు (Compostite Course): PAPER - I

(First Language)

గరిష్ఠ మార్కులు : 70 | సమయం : 3 గం॥ 15 ని॥లు

సూచనలు :

1. విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.
2. ప్రశ్న పత్రాన్ని విద్యార్థులు చదువు కోవడానికి 15 ని॥ల సమయం, సమాధానాలు రాయడానికి 3 గం॥ల సమయం కేటాయింపబడినది.
3. భాషాంశాలకు సబంధించిన అతిలఘుసమాధాన ప్రశ్నలకు, బహుళైచ్ఛిక ప్రశ్నలకు మరియు సొంతవాక్యములకు సంబంధించిన జవాబులను ప్రధానసమాధాన పత్రంలోనే రాయాలి.
4. భాషాంశాలకు సంబంధించిన జవాబులును ఒకేచోట వరుస క్రమంలో రాయాలి.
5. సమాధానములన్ని స్పష్టంగాను, సరళవ్యావహారిక భాషలోను ఉండేటట్లుగా రాయాలి.

## విభాగము - I (32 మార్కులు)

**I. భాషాంశాలు (12 మార్కులు):**

**(పదజాలం - వ్యాకరణాంశాలు)**

**1. క్రింది అతిలఘుప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులను రాయండి.** **8 × 1 = 8 మా॥**

అ) కుటుంబంలోని <u>మర్మము</u> తెలుపరాదు - గీతగీసిన పదానికి అర్థం రాయండి.

ఆ) దశరథుని కుమారుడు - అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.

ఇ) <u>నీరము</u> జగతికి జీవాధారం. - గీతగీసిన పదానికి రెండు పర్యాయపదాలు రాయండి.

ఈ) అందరినీ <u>హరి</u> రక్షించును. - గీతగీసిన పదానికి రెండు నానార్థపదాలు రాయండి.

ఉ) అందరికీ <u>శ్రీ</u> అవసరం. - గీతగీసిన పదానికి వికృతిపదం రాయండి.

ఊ) ఉదయం గుడితలుపులు తెరిచారు. ఒక భక్తురాలు భక్తితో గుడిలో ప్రవేశించింది. దైవాన్ని ఆరాధించింది. ఆనందంతో తిరిగి వెళ్ళింది. - ఈ వాక్యాలలోని రుగాగమ సంధిపదాన్ని గుర్తించండి.

ఋ) <u>ప్రతిదినం</u> ధర్మంచేయాలి. - గీతగీసిన పదానికి సమాసం పేరును రాయండి.

ౠ) ధర్మాన్ని ఆచరిస్తే పుణ్యం కలుగుతుంది. - ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యము ?

**2. క్రింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సూచించిన విధంగా సరియైన జవాబులను గుర్తించి, సరియైన సమాధానమును సూచించే పదాన్ని రాయండి.** **2 × 1 = 2 మా॥**

అ) నీ కరుణాకటాక్షవీక్షణములకై నిరీక్షించుచున్నాము. - ఇందులోని అలంకారాన్ని గుర్తించి రాయండి.

A) వృత్త్యనుప్రాసాలంకారం B) లాటానుప్రాసాలంకారం C) యమకాలంకారం

ఆ) చిక్కని - ఇది ఏ గణము ?

A) 'ర' గణము B) 'భ' గణము C) 'జ' గణము

www.sakshieducation.com

3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలు రాయండి. 2 × 1 = 2 మా॥

www.sakshieducation.com

అ) కనువిప్పు :

ఆ) చమత్కారం :

## II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు):

4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. 1 × 5 = 5 మా॥

మా సర్దారుడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ
దోసంబున్గని నొచ్చుకోకు, నినుఁజేర్తున్ నీ గృహంబిప్పుడే,
నా సైన్యంబును దోడుగాఁబనిచెదన్, నా తల్లిగాఁదోడుగా
దోసిళ్ళన్ నడిపింతు; నీ కనులయందున్ దాల్మి సారింపుమా!

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించుఁ నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు, నా
నీరమె శక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచితప్రభన్
బౌరుషవృత్తులిట్లధము, మధ్యము, నుత్తము గొల్చువారికిన్.

5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5 మా॥

పూజకన్న నెంచ బుద్ధి ప్రధానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులముకన్న మిగుల గుణము ప్రధానంబు
విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు :

అ) పూజకంటే ప్రధానమైనది ఏది ?

ఆ) మాటకంటే దృఢమైనది ఏది ?

ఇ) కులముకంటే ప్రధానమైనది ఏది ?

ఈ) ఈ పద్యంలోని మకుటం ఏది ?

ఉ) ఈ పద్యం ఏ శతకం లోనిది ?

6. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5 × 1 = 5 మా॥

సనాతన భారతీయసంస్కృతి విశిష్టమైనది. మన ఆచారవ్యవహారాలు, పటిష్టమైన కుటుంబవ్యవస్థ ప్రపంచానికే తలమానికంగా నిలిచాయి. మనదేశంలోని కుటుంబ జీవన విధానం ఆదర్శవంతంగా ఉంటుంది. దేశంలో విభిన్నభాషలు, మతాలు, కులాలు ఉన్నాయి. మనమంతా భారతీయులం. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ సంస్కృతిలోని ముఖ్యలక్షణం. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు ఆర్షధర్మాన్ని ప్రబోధిస్తున్నాయి.

www.sakshieducation.com

వ్యాసమహర్షి రచించిన మహాభారతం పంచమవేదంగా కీర్తిపొందింది. శ్రీమద్రామాయణం ఉత్తమ కుటుంబ
www.sakshieducation.com
జీవనవిధానానికి ప్రతీకగా నిలిచింది. బైబిల్, ఖురాన్ వంటి మతగ్రంథాలు శాంతిని పెంపొందిస్తున్నాయి. భారతీయులందరు సకల జనుల సౌభాగ్యానికి కృషి చేయాలి. పరోపకార బుద్ధిని పెంపొందించుకోవాలి. నిరుపేదల్లో దైవాన్ని దర్శించాలి. మహనీయుల అడుగుజాడల్లో నడిచి ఆదర్శంగా నిలవాలి.

ప్రశ్నలు :

అ) మనదేశంలో ఏది ఆదర్శవంతంగా ఉంటుంది ?

ఆ) మనదేశ సంస్కృతిలోని ముఖ్యలక్షణం ఏది ?

ఇ) మహాభారతం ఏవిధంగా కీర్తిపొందింది ?

ఈ) శ్రీ మద్రామాయణం దేనికి ప్రతీకగా నిలించింది ?

ఉ) ఎవరిలో దైవాన్ని దర్శించాలి ?

**7. ఈ క్రిందివాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండలపేర్లను రాయండి.** **5 × 1 = 5 మా॥**

అ) బాలురైన రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు.

ఆ) యుద్ధరంగంలో రామరావణులు భీకరంగా యుద్ధం చేశారు.

ఇ) శ్రీరామపట్టాభిషేకంకోసం అయోధ్య తనను తానే అలంకరించుకుంది.

ఈ) హనుమంతుడు లంకలో ప్రవేశించి సుందరమైన అశోక వనాన్ని ధ్వంసం చేశాడు.

ఉ) శ్రీరామ సుగ్రీవులు కిష్కింధంలో అగ్నిసాక్షిగా స్నేహం చేసుకున్నారు.

## III. వ్యక్తీకరణ - సృజనాత్మకత (38 మార్కులు):

**అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యములు మించకుండా లఘుసమాధానాలు రాయండి.** **9 × 2 = 18 మా॥**

8) 'భిక్ష' పాఠ్యభాగరచయిత శ్రీనాథుని గురించి రాయండి.

9) 'శతకం' అనే ప్రక్రియను గురించి రాయండి.

10) 'గోరంతదీపాలు' పాఠ్యభాగరచయిత పులికంటి కృష్ణారెడ్డి గారిని గురించి రాయండి.

11) 'పేరిక' అనే ప్రక్రియను గురించి రాయండి.

12) 'పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి' - దీన్ని గురించి వివరించండి.

13) 'గోరంతదీపాలు' పాఠ్యభాగంద్వారా మీరు గ్రమించిన ఐదు విషయాలు రాయండి.

14) సీత పాత్రస్వభావాన్ని గురించి రాయండి.

15) 'సీతను అప్పగించడమే అన్ని విధాలుగా మంచిది' - అని పలికిన విభీషణుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు?

16) "సంపాతి" వృత్తాంతాన్ని గురించి రాయండి.

www.sakshieducation.com

**ఆ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యములు మించకుండా లఘుసమాధానాలు రాయండి.** **4 × 5 = 20 మా॥**

www.sakshieducation.com

17) 'మాతృభావన' పాఠ్యభాగం ఆధారంగా శివాజీవ్యక్తిత్వాన్ని, అతని గుణగనాలను గురించి రాయండి.

(లేదా)

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు కదా ! దానిని మీరెలా సమర్థిస్తారు ?

18) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

(లేదా)

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు – దీన్ని సమర్థిస్తూ రాయండి.

19) శ్రీమద్రామాయణాన్ని రాయడానికి వాల్మీకి మహర్షికి కల్గిన ప్రేరణగురించి రాయండి.

(లేదా)

మారీచుని సహాయంతో రావణుడు సీతను అపమరించిన తీరును రాయండి.

20) మీ పాఠశాల వార్షికోత్సవానికి ఒక స్త్రీవాద రచయిత్రి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నింపదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితా రాయండి.

(లేదా)

పల్లెల గొప్పదనాన్ని, అక్కడి ప్రజల మధ్యగల అనుబంధాన్ని వివరిస్తూ మిత్రునకు లేఖ రాయండి.

www.sakshieducation.com